# అప్పో అప్పులు!

"బయటికెళ్ళి మాట్లాడుకుందాం రండి" అంటూ తనకోసం వచ్చిన వాళ్ళని బయటికి తీసుకెళ్ళాడు సీతారాం.

"వాళ్ళంతా ఎవరో తెలుసా! అప్పుల వాళ్ళోయ్" అన్నాడు సుబ్బారావు నవ్వుతూ.

మరనాడే ఒకటో తారీఖు. నేను జీతాల బిల్లులో సంతకం పెడుతూ యథాలాపంగా పైకి చూశాను. నాపై పేరే సీతారాంది! అతని జీతంలో అన్నీ కోతలే! ప్రావిడెంటు ఫండు అప్పులు, కోఆపరేటివ్ అప్పులు, పండుగ అడ్వాన్సులు, సైకిల్ అడ్వాన్సులు, శలవజీతం అడ్వాన్సుల తాలూకు కోతలు పోను చేతికి వచ్చేది చాలా స్వల్పం! గుండె గుభేలుమంది!

నాకు వణుకు పుట్టింది గాని సీతారాం మాత్రం ఎప్పటిలాగా సంతోషంగా, చలాకీగా ఉన్నాడు. ఆరోజుకూడా అతనికోసం మనుష్యులు వస్తూనేవున్నారు! అతను ఎవరికే సమాధానం చెప్పి పంపుతున్నాడో నాకు తెలియలేదు. కొందరికి డబ్బులు యివ్వటంకూడా చూశాను!

సిగరెట్టుగాని, టిఫిన్, కాఫీ అలవాట్లు లేనివాణ్ణి, మా ఆఫీసులో అతనొక్కణ్ణే చూశాను. అంత పొదుపుగా ఉన్నవాడికి అన్ని అప్పు లెందుకున్నాయో తెలియలేదు. లేక అప్పులవల్ల ఏర్పడ్డ పొదుపే నేమో యిది!

* * *

ఒకనాడు సీతారాం నాదగ్గరికి వచ్చాడు. "మీరు ప్రావిడెంటు ఫండు లోను పెట్టారా?" అని అడిగాడు.

నాకంత అవసరం లేదన్నాను.

"పోనీ నాకోసం పెడతారా. మీ వాయిదాలన్నీ మీ బదులు నేనే చెల్లిస్తాను. పదిరూపాయలు పైన యిస్తాను. అదీ అడ్వాన్సుగా" అంటూ ప్రాధేయపడ్డాడు.

సరేనని లోను పెట్టి డబ్బుయిచ్చాను.

తర్వాత నాకు తెల్సిన ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే, అతను ఇట్లా ఇంకా కొంతమందిచేత తనకోసం లోను పెట్టించాడట. అంతేగాదు అందరికీకూడా మాటప్రకారం వాయిదాలు చెల్లిస్తూనే ఉన్నాడు.

* * *

"అదిగో! అటుచూడు."

"ఎవరు...మన సీతారాం గదా!"

"అవును చూసావా అతని అవతారం. ఆ మాసిన బట్టలు! కనీసం ఆ తలకు ఇంత నూనె అయినా రాసుకోలేదు."

"అతని బాధ అతనిది" అన్నాను!

* * *

---

రెంటాల జూనియర్, హాస్యప్రియ

నాకు మా ఊరు బదిలీ అయింది. నలుగురు పిల్లలు. జీవితం సాఫీగా గడిచిపోతోంది.

అప్పుడప్పుడు సీతారాం గుర్తొస్తుండేవాడు.

"సీ తా రా ం పోయాడటోయ్!" అన్నాడు మా సెక్షన్ హెడ్!

నాకు షాక్ కొట్టినట్లయింది. ఆయనే అన్నాడు మళ్ళీ "పదిహేను రోజులైందట! నిన్న హైదరాబాదునుంచివస్తుంటే సుబ్బారావు చెప్పాడు."

* * *

"ఏమోయ్ గోపాలం! కులాసా? మన వాళ్ళంతా బాగున్నారా?" అన్నాన్నేను అనుకోకుండా రోడ్ మీద కలిసిన అతణ్ణి చూసి.

"బాగానే ఉన్నార్రా!"

ఇద్దరం కల్సి హోటల్లోకి వెళ్ళాము. రెండు కాఫీలకి ఆర్డరిచ్చి "ఇంకా ఏమిట్రా విశేషాలు?" అన్నా.

"ఏమున్నయోయ్! అన్నీ మామూలే!"

"మన సీతారాం పోయాడటగా! పాపం!" అన్నాను.

"అవునోయ్ పోయాడు _ ఆ రోజు, అతనికోసం ఎప్పుడూ వస్తుండే ఆ కొంత మంది ఆఫీసుకు వచ్చారు. అయితే వాళ్ళ ముఖాలు చాలా సంతోషంగా ఉండటం నాకు చాలా ఆశ్చర్యం కల్గించింది. ఆరా తీస్తే అప్పుడు తెలిసింది! అతను లోను తీసుకొన్న డబ్బంతా నెలకు పన్నెండు రూపాయల హెచ్చువడ్డీలకిఅప్పులిస్తుండేవాడని! శ్లేష్మంలో ఈగనుకున్నాంగాని, పెద్దసైజు జలగట!"

"ఆఁ..." అన్న నానోరు అటాగే తెరుచుకు ఉండిపోయింది!!! ★

అందరు చదివితీరవలసిన పుస్తకము

సెక్సు విజ్ఞానార్జనకు మొదటిమెట్టు

## వాత్స్యాయన కామసూత్రాలు

ధనికొండ రచన

ఇందులో నాలుగుజాతుల స్త్రీలవర్ణన, వేశ్యలు, వారి కౌపిలం వశీకరణ మున్నగు శృంగార విషయములు, అతిసులభశైలిలో వ్రాయబడినవి. ఇంకా ఎన్నో తెలుసుకొనవలసిన విషయములు చదువరులు చదివితేనే తెలియగలవు. ముచ్చటయిన ముద్రణ. మూడురంగుల ముఖచిత్రము.

కొన్ని ఫుల్ పేజీ ముఖ్య చిత్రములుగల పుస్తకం వెల: రు. **10/-**

పంపినవారికి పోస్టేజి ఉచితము. ఇటువంటి గ్రంథము తెలుగులో వెలువడలేదు.

బాలసరస్వతీ బుక్ డిపో.

మద్రాసు-600001, ఫోన్: ౨౧౪౮౪